www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -287 బుధవారం 1 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

## తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను

# అరెస్ట్ చేయొద్దు

**ఫార్ములా-ఈ రేసు కేసులో ముగిసిన విచారణ**
**మధ్యంతర ఉత్తర్వులను పొడిగించిన హైకోర్టు**



హైదరాబాద్,డిసెంబర్ 31 ప్రజావినికిడి: ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశిస్తూ.. మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై గత విచారణ సందర్భంగా .. ఈనెల 30 వరకు అరెస్టు చేయొద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కేటీఆర్‌పై ఏసీబీ నమోదు చేసిన కేసులో దర్యాప్తు కొనసాగించవచ్చని స్పష్టం చేసింది. పది రోజుల్లో కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను ధర్మాసనం ఈనెల 27కి వాయిదా వేసింది. ఆ తర్వాత విచారణ 31కి వాయిదా పడింది. తాజాగా ఇరు వైపులా వాదనలు ముగియగా.. కేటీఆర్ పిటిషన్‌పై తీర్పును రిజర్వు చేసింది. తీర్పు ఇచ్చే వరకు అరెస్టు చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది. ఏసీబీ తరపున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే

## 4న తెలంగాణ

# కేబినేట్ భేటీ



**రైతు భరోసా, పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులపై చర్చ**

**యాదగిరిగుట్ట బోర్డు నియామకంపైనా చర్చకు అవకాశం**

**సిఎం రేవంత్ అధ్యక్షతన సచివాలయంలో భేటీ**

హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి: తెలంగాణరాష్ట్ర మంత్రివర్గ సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జనవరి 4న సాయంత్రం 4గంటలకు సచివాలయంలో జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు, కొత్త రేషన్ కార్డులు, టూరిజం పాలసీపై చర్చించే అవకాశముంది. సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. కొత్త రేషన్ కార్డులకు ఆదాయ పరిమితి, దరఖాస్తుల స్వీకరణపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్దిదారులకు సబ్సిడీ రేట్లతో ఇసుక, సిమెంట్, స్టీల్ సరఫరా చేయాలన్న ప్రతిపాదనపై కేబినెట్ చర్చించనున్నట్లు సమాచారం. విద్యుత్ కమిషన్, బీసీ డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ కమిషన్ నివేదికలపై చర్చించే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట దేవాలయానికి తితిదే తరహాలో ప్రత్యేక బోర్డు ఏర్పాటుపై మంత్రిమండలి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. యాదగిరిగుట్ట ఆలయానికి 20 మందితో పాలక మండలి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. నూతన టూరిజం పాలసీపై కేబినెట్ ఆమోదముద్ర వేసే అవకాశం ఉంది. కొత్త టూరిజం పాలసీపై ఇటీవల అసెంబ్లీలోనూ చర్చించారు.

కొత్త ఏడాది కానుకగా తెలంగాణ ప్రభుత్వం పలు హామీల అమలుకు సంబంధించి నిర్ణయం తీసుకోనుంది. అందులో భాగంగా జనవరి 4న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. సెక్రటేరియట్ లో సాయంత్రం 4 గంటలకు ఈ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు.

## చేసింది చాలు.. ఇక ఆపండి

**ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్ పరిధి**
**తెల్లకుండా ఎలా కూల్చివేతలు**
**చేపడతారని నిలదీత**
**ఇది పునరావృతమైతే**
**కమిషనర్‌ను కోర్టుకు**
**పిలవాల్సి వస్తుందని**




2లో.




## 200 కొత్త పంచాయతీలు

**అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే వినతుల వెల్లువ గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో సర్కార్ కసరత్తు**



2లో.

## సమిష్టి కృషితో వికసిత భారత్

**కొత్త సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా మోడీ**



న్యూఢిల్లీ,డిసెంబర్ 31 ప్రజావినికిడి: నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలను ఉద్దేశిస్తూ.. పోస్టు పెట్టారు. ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలను గురించి వివరిస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. 'సమష్టిగా ప్రయాత్నించి.. 2024లో అనేక విజయాలు అందుకున్నాం. 2025లో మరింత కష్టపడి పనిచేసి వికసిత్ భారత్ కలను సాకారం చేసుకుందాం' అని మోదీ పేర్కొన్నారు. దీనితో పాటు ఈ ఏడాది భారత్ సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోను ఆయన పంచుకున్నారు. ఈ వీడియో ఒక ఏడాది కాలంలో సాధించిన పురోగతి, ఐక్యత, వికసిత్ భారత్ వైపు వేసిన అడుగులను గుర్తుచేస్తుందన్నారు.

## కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

**డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు**



2లో.

## సినీ పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగొద్దు

**: కేటీఆర్ వ్యాఖ్యలపై దిల్ రాజు రియాక్షన్**

**సినిమా వాళ్లతో సెటిల్ చేసుకున్నాక సీఎం సైలెంట్ అయ్యాడన్న కేటీఆర్**

**సినీ పరిశ్రమకు లేనిపోని రాజకీయాలు ఆపాదించవద్దన్న దిల్ రాజు**

**కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరమని వెల్లడి**



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి: ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు, ప్రచారం కోసం మాత్రమే సీఎం రేవంత్ రెడ్డి సినిమా వ్యక్తుల గురించి మాట్లాడుతున్నాడని... అయితే సినిమా వాళ్లతో వ్యవహారం సెటిల్ చేసుకున్నాక ఇప్పుడేమీ మాట్లాడడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిన్న వ్యాఖ్యానించడం తెలిసిందే. దీనిపై ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల సమావేశంపై కేటీఆర్ వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. చిత్ర పరిశ్రమను అనవసర వివాదాల్లోకి లాగొద్దని స్పష్టం చేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు లేనిపోని రాజకీయాలు అంటగట్టడం సరికాదని అన్నారు. రాజకీయ విమర్శలు, రాజకీయ దాడులు-ప్రతిదాడులకు చిత్ర పరిశ్రమను వాడుకోవద్దని దిల్ రాజు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశం చాటుమాటు వ్యవహారమేమీ కాదని తెలిపారు. చిత్ర పరిశ్రమ సమస్యలు, బాగోగులపై స్నేహపూర్వకంగా చర్చ సాగిందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం పట్ల చిత్ర పరిశ్రమ సంతృప్తిగా ఉందని వివరించారు. రాష్ట్రాభివృద్ధిలో చిత్ర పరిశ్రమ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం చిత్ర పరిశ్రమ నుంచి సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారని దిల్ రాజు తెలిపారు.

## భగీరథమ్మ చెరువు బఫర్ జోన్‌లో కూల్చివేతలు

**హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడలో హైడ్రా కూల్చివేతలు**

**ఇటీవల అక్రమంగా రేకుల షెడ్లు నిర్మించినట్లు ఫిర్యాదులు**

**జేసీబీలతో కూల్చివేసిన అధికారులు**



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి: హైడ్రా మరోసారి అక్రమ నిర్మాణాల కూల్చివేతలను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని నానక్‌రాంగూడ భగీరథమ్మ చెరువు బఫర్ జోన్‌లోని అక్రమ నిర్మాణాలను అధికారులు జేసీబీలతో కూల్చివేయిస్తున్నారు. ఈ చెరువు బఫర్ జోన్‌లోని రెండు ఎకరాల స్థలంలోని కొంత భాగంలో ఇటీవల ఆక్రమణదారులు రేకుల షెడ్లు నిర్మించారు. ఈ నిర్మాణాలపై హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం నాడు శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు కలిసి భగీరథమ్మ చెరువు వద్దకు చేరుకొని జేసీబీలతో నిర్మాణాలను కూల్చివేశారు.

## తీర్పు ఇచ్చే వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం అడిగింది. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.

## 4న తెలంగాణ కేబినేట్ భేటీ

కేబినెట్ సమావేశంలో కొత్త రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, బీసీ రిజర్వేషన్ లపై డెడికేటెడ్ కమిషన్ నివేదిక, ఎస్సీ వర్గీకరణ, భూమిలేని నిరుపేదలకు రూ.12 వేల సాయం మొదలైన అంశాలపై చర్చించనున్నారు. ఇప్పటికే రైతు భరోసా, భూభారతి, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అసెంబ్లీలో చర్చించిన విషయం తెలిసిందే. సంక్రాతి కానుకగా కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. అందులో భాగంగా ఇటీవల ఉపముఖ్యంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన సబ్ కేబినెట్ భేటీ జరిగింది. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, భూభారతి, నిరుపేదలకు 12 వేల ఆర్థిక సాయం తదితర అంశాలపై ఉపసంఘం సమావేశంలో చర్చించారు. మంత్రి వర్గ ఉపసంఘంలో చర్చించిన అంశాలను కేబినెట్ కు సిఫారసు చేశారు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సబ్ కేబినెట్ లో చర్చించిన అంశాలను అభిప్రా యాలను జనవరి 4న జరగబోయే కేబినెట్ పరిగణనలోకి తీసుకోనుంది. ఉపసంఘం సిఫారసుల ఆదారంగా చర్చించి ఈ అంశాలపై నిర్ణయం తీసుకోనున్నారు. కొత్త సంవత్సరం, సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు శుభవార్త చెప్పేందుకు మరికొన్ని పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ మొదలుపెట్టింది. జనవరి నాలుగున రాష్ట్ర ప్రజలకు దీనిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన జారీ చేయనుంది .

## చేసింది చాలు.. ఇక ఆపండి

హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:



: కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనా థ్‌పై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు చేసింది చాలు.. ఇక ఆపండంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఖాజాగూడా చెరువులో హైడ్రా కూల్చివేతలపై అంశంపై హైకోర్టులో మంగళవారం నాడు విచార ణ జరిగింది. ఈ సందర్భంగా వాదనలు విన్న న్యాయమూర్తి హైడ్రా తీరు పై కన్నెర్ర జేశారు. కూల్చివేతలు చేపట్టిన భూమి ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉ న్నట్లు ఎలా చెబుతున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. ఆధారాలు ఉ న్నాయా? అని హైడ్రాను నిలదీసింది, పిటిషనర్ వద్ద అన్ని డాక్యూ మెంట్స్ ఉన్నాయి కదా? అని హైడ్రాను ప్రశ్నించింది కోర్టు. ఎఫ్‌టీఎల్, బ ఫర్ జోన్ పరిధి తేల్చకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని నిలదీసింది.వెంటనే కమిషనర్‌కు చెప్పి కూల్చివేతలు ఆపివేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. లేదంటే తాము ఎలా డీల్ చేయాలో అలా డీల్ చేస్తామని తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. ఇలాంటివి పునరావృతం అయితే కమిషనర్ రంగనాథ్‌పై సీరియస్ యాక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు . ఇదే సమయంలో పిటిషనర్‌కు కూడా కీలక ఆదేశాలిచ్చింది హైకోర్టు ధర్మాసనం. పిటిషనర్ కూడా జీహెచ్ఎంసీ పర్మిషన్ లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని అన్నారు. పిటిషనర్ వేసిన తాత్కాలిక ఫెన్సింగ్ కూడా 24 గంటల్లో పిటిషనరే తొలగించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా..?:కెటిఆర్

హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:



అన్నపూర్ణ నా తెలంగాణలో బువ్వకోసం బిడ్డల ఏడ్పులా..? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కోటీ 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన నా తెలంగాణలో పట్టెడన్నం కోసం పసిబిడ్డల ఆర్తనాదాలా అని పేర్కొన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలన మూలంగా ఆకలిచావులు, ఆత్మహత్యలు, వలసలు, అంబలి కేంద్రాలకు నిలయమైన తెలంగాణను పదేళ్ల కెసిఆర్ పాలనలో దేశానికే అన్నపూర్ణగా నిలిపామని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో అన్నమో రామచంద్రా అని ఆకలికేకలా..? అని మండిపడ్డారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో గురుకులాల్లో చదువుకుని ఎవరెస్ట్ శిఖరాలు అధిరోహించి, వందశాతం ఉత్తీర్ణత సాధించి ప్రతిభ చాటిన విద్యార్థులు .. నేడు గుప్పెడన్నం కోసం గుండెలవిసేలా రోదించడమా..సిగ్గు సిగ్గు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది పాలకుల పాపం..విద్యార్థులకు శాపం..జాగో తెలంగాణ జాగో అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

# ఇక చరిత్రలోకి జారుకున్న 2024

# కొత్త అడుగుల్లోకి ప్రవేశించిన ప్రపంచం

### నూతన సంవత్సరంలోకి తొలిగా కిరిబాటి దీవులు తరవాత క్రమంలో న్యూజిలాండ్ ప్రవేశం




హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
ప్రపంచ దేశాలకు కొత్త అధినేతలను తీసుకొచ్చిన 2024 ఇక చరిత్రగా మిగలనుంది.అది అందించిన జ్ఞాపకాలను మదిలో పదిలం చేసుకొని.. కొత్త అడుగులు వేయడానికి ప్రపంచం సిద్దం అవుతోంది. అయితే మనకంటే ముందే కొన్ని దేశాలు కొత్త ఏడాదిని ఆహ్వానించాయి. పసిఫిక్ మహా సముద్రంలోని కిరిబాటి దీవుల్లోని ప్రజలు అందరికంటే ముందే నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన చాతమ్ ఐలాండ్స్ 2025లోకి ప్రవేశించింది.
న్యూజిలాండ్ వాసులు కూడా 2025లోకి అడుగుపెట్టారు. భారత్‌లో కాలమానం ప్రకారం సాయంత్రం 4.30 గంటలకు ఆ దేశం కొత్త ఏడాదిని స్వాగతించింది. ఆనందోత్సాహాల మధ్య కివీస్ ప్రజలు నూతన సంవత్సరాన్ని ఆహ్వానించేందుకు సిద్ధమయ్యారు. ఆక్లాండ్ స్కై టవర్ వద్ద న్యూఇయర్ వేడుకలు అట్టహాసంగా మొదలు అయ్యాయి. ఆస్ట్రేలియాలో మనకంటే అయిదున్నర గంటల ముందు నూతన సంవత్సరం మొదలవుతుంది. ఇక సూర్యుడు ఉదయించే దేశంగా పేరున్న జపాన్ కూడా మూడున్నర గంటల ముందే 2025లోకి అడుగుపెడుతుంది. ఇదే సమయానికి దక్షిణ కొరియా, ఉత్తరకొరియా దేశాలు కూడా కొత్త ఏడాదిలోకి ప్రవేశిస్తాయి. భారత్ పొరుగు దేశాలైన భూటాన్, నేపాల్, బంగ్లాదేశ్ మనకంటే 30 నిమిషాల ముందు కొత్త సంవత్సరంలోకి వెళ్తాయి. సమోవాలో నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమైన ఎనిమిదిన్నర గంటలకు మనం 2025లోకి అడుగుపెడతాం. అదే సమయానికి భారత్‌తో పాటు శ్రీలంకలోనూ జనవరి ఒకటి వస్తుంది. ఇక మన తర్వాత సుమారు నాలుగున్నర గంటలకు అత్యధికంగా 43 దేశాలు ఒకేసారి కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతాయి. వాటిలో జర్మనీ, నార్వే, ఫ్రాన్స్, ఇటలీ లాంటి ఐరోపా దేశాలతో పాటు కాంగో, అంగోలా, కామెరూన్ లాంటి ఆఫ్రికా దేశాలు ఉన్నాయి. భారత్ తర్వాత అయిదున్నర గంటలకు ఇంగ్లండ్‌లో న్యూఇయర్ మొదలవుతుంది. మనకు జనవరి 1 ఉదయం 10.30 గంటలు అయినప్పుడు అమెరికాలోని న్యూయార్క్ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతుంది. ఇక కొత్త సంవత్సరం ఆఖరుగా వచ్చే భూభాగాలు అమెరికా పరిధిలోని బేకర్, హోవార్డ్ దీవులు. అయితే ఇక్కడ జనావాసాలు లేకపోవడంతో అమెరికన్ సమోవాను చివరిదిగా పరిగణిస్తారు. రష్యాలో నూతన సంవత్సర వేడుకలను రెండుసార్లు జరుపుకొంటారు. ఆయా దేశాల క్యాలెండర్ల ప్రకారం అక్కడ న్యూఇయర్ వేడుకలు జరుగుతాయి.

# 200 కొత్త పంచాయతీలు

**అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే వినతుల వెల్లువ గ్రామ పంచాయతీల ఎన్నికల నేపథ్యంలో సర్కార్ కసరత్తు 350 కనీస జనాభా నిబంధనను మార్చాలని ఒత్తిడి కొత్త, పాత గ్రామ పంచాయతీలకు కలిపి ఎన్నికలు?**




హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
రాష్ట్రంలో కొత్తగా మరో 200 గ్రామ పంచాయతీల ఏర్పాటుకు ప్రభు త్వం ఆలోచన చేస్తోంది. శాసనసభ ఎన్నికలకు ముందు ఆయా ప్రజాప్రతినిధులు స్థానికంగా ఇ చ్చిన హామీ మేరకు ఇప్పుడు ఒత్తిడి పెరుగుతోంది. కొత్త పంచాయతీలను ఏర్పాటు చేయాలని కోరు తూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిల నుంచి పం చాయతీరాజ్ శాఖకు విజ్ఞప్తి చేస్తున్నారు. తండా లు, గూడెంలు, పెద్ద గ్రామాలకు అనుబంధంగా ఉన్న కొన్ని ఆవాసాలను కొత్తగా పంచాయతీలుగా తీర్చిదిద్దాలని కోరుతున్నారు. ఎన్నికల ప్రచార స మయంలో ఆయా స్థానిక ప్రజల కోరిక మేరకు త ప్పకుండా పంచాయతీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు పంచాయతీ సమరానికి సమయం దగ్గర పడడంతో కొత్త పంచాయతీల ఏర్పాటు అంశం తెరమీదకు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పం చాయతీరాజ్ చట్ట సవరణ చేసి పలు మార్పులు చేర్పులు చేసింది. కొన్నిచోట్ల పంచాయతీలను ము న్సిపాలిటీల్లో కలిపింది. మరికొన్ని మున్సిపాలిటీల ను నగర పాలక సంస్థలుగా మార్పు చేసింది. దీం తో పాటు చట్టంలో పలు నిబంధనలను కూడా స వరించింది.పంచాయతీల్లో రిజర్వేషన్లు, ఎన్నికలు తదితర అంశాలను ప్రభుత్వం కొలిక్కి తెస్తోంది. ఇదే సమయంలో కొత్త పంచాయతీలను కూడా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను పరిష్కరించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీల సంఖ్య పెరిగితే అందుకు అనుగుణంగా కేంద్ర నిధులు పెరుగుతాయని భావిస్తున్నారు. కొత్త పం చాయతీల ఏర్పాటుకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదముద్ర వేసిన తర్వాత ప్రభుత్వం కొత్త గ్రామ పంచాయతీలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంటుంది. అయితే త్వరలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోన్న నేపథ్యంలో పాత పంచాయతీలతో పాటు కొత్తగా ఏర్పాటు అవుతున్న మరో 200 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు ఒకేసారి నిర్వహించేలా అధికారులు యోచిస్తున్నారు. కొత్త పంచాయతీల్లో వార్డులు, ఓటర్ల జాబితా కూడా సిద్ధం చేస్తున్నారు. తాజాగా 200 పంచాయతీలను ఏర్పాటు చేస్తే మొత్తం రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల సంఖ్య 13,191కు పెరుగుతుంది. కాగా కొత్త పంచాయతీల ఏర్పాటుపై ప్రభుత్వం అధికారికంగా నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది.కొత్తగా ఏర్పాటు చేయాలని కోరుతున్న గ్రామపంచాయతీల్లో అత్యధికంగా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు వంటి ఏజెన్సీ జిల్లాల్లోనే ఉన్నాయని సమాచారం. ఆయా జిల్లాల్లో కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల నుంచి పంచాయతీ రాజ్ శాఖకు విజ్ఞప్తులు రావడంతో ప్రభుత్వం సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. కొత్త గ్రామ పంచాయతీలపై ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని, ఎలాగైనా ఏర్పాటుచేసి తీరాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నారు. దీంతో అవసరమైన చోట్ల ఇప్పటికే ప్రతిపాదనలను తీసుకున్న పంచాయతీ రాజ్‌శాఖ పరిశీలన తర్వాత జనాభా దూరం తదితర పారామీటర్ల ఆధారంగా సుమారు 200 కొత్త పంచాయతీల ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వచ్చింది. అయితే ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు తక్కువ జనాభా ఉండడంతో చాలా ప్రతిపాదనలను తిరస్కరించి, ఆయా ప్రజాప్రతినిధులకు ఇప్పటికే సమాచారాన్ని ప్రభుత్వం అందించింది.
ఒక గ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలంటే కనీసం 350 మంది జనాభా ఉండానే నిబంధన కారణంగా ఇబ్బంది ఎదురవుతోంది. 350 జనాభా నిబంధన చాలా చోట్ల అడ్డంకిగా మారింది. ఈ కనీస జనాభా నిబంధనను మార్చయినా అన్నింటికీ ఒకే చెప్పాలని ప్రభుత్వంపై ప్రజాప్రతినిధులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. తాము ప్రతిపాదించిన ఒక్క గ్రామాన్ని కూడా తొలగించవద్దని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ ప్రాంతాలు ఆయా గ్రామ పంచాయతీలకు దూరంగా ఉండడం వల్ల పాలనాపరమైన సమస్యలు వస్తున్నాయి. అభివృద్ధి విషయంలో తమను నిర్లక్ష్యం చేస్తున్నారని గూడాలు, తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వచ్చిన అభ్యర్థుల ముందు ఇదే డిమాండ్ పెట్టారు. తాము అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని అభ్యర్థులు హామీ ఇచ్చారు. ఇప్పుడా హామీ నిలుపుకునే అవకాశం రావడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెట్టారు. ఎన్నికలకు ముందే పంచాయతీలను ఏర్పాటు చేస్తే పార్టీకి కూడా కలిసి వస్తుందని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గూడేలు, తండాలు, అనుబంధ గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేస్తే అక్కడి ప్రజలకు దూరభారం కూడా తగ్గుతుంది. కేంద్ర, రాష్ట్రం నుంచి ప్రత్యేక నిధులు కూడా పెరిగి వల్ల అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## కనీసం జీవితాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు

### డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కష్టాలు తెచ్చింది : హరీశ్‌రావు

హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:



పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తాం అంటూ డబ్బా కొట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం శోచనీయం. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న 6 వేల మంది ఆర్పీలకు ఆరు నెలలుగా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నా వారిని ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులకే జీతాలు చెల్లించకుండా వారిని పేదరికంలోకి నెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. జీతాల కోసం ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టయినా లేకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా అయినా ఆర్పీల పెండింగ్ జీతాలను చెల్లించి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పులు వస్తేనే పురోగతి: కేసీఆర్

**ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందన్న కేసీఆర్**
**2025లో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించిన కేసీఆర్**
**మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని వ్యాఖ్య**



కొత్త ఏడాదిలో ప్రజల జీవితాల్లో గుణాత్మకమైన మార్పులు సాధించడం ద్వారానే పురోగతి సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. 2025 కొత్త ఏడాది సందర్భంగా ఆయన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు చెబుతూ ప్రకటనను విడుదల చేశారు.
అదే సమయంలో పురోగతి దిశగా ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. 2025 సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. కాలప్రవాహంలో వచ్చే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా స్వీకరించే స్థితప్రజ్ఞతను అలవర్చుకుంటూ ఆశావహ దృక్పథంతో జీవితాలను చక్కదిద్దుకోవాలన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్టు జన్నారం కాలనీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

### మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సామ్య రమేష్ గౌడ్..



ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్): మెట్టు జన్నారం కాలనీ ప్రజలకు నూతన సంవత్సర (2025) శుభాకాంక్షలు తెలియజేసిన అబ్దుల్లాపూర్ మెట్టు మాజీ ఎంపిటిసి 2 తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం అందరి కుటుంబాలలో సుఖ సంతోషాలతో ఉండాలని. అనుకున్న పనులు త్వరగా నెరవేరాలని ఆశ భావం వ్యక్తం చేస్తున్నానని రాబోయే రోజులలో ఈ కొత్త సంవత్సరంలో ఆర్థిక ఇబ్బందులు తొలిగిపోవాలని జన్నారం కాలనీ ప్రజలు అబ్దుల్లాపూర్మెట్ మండల ప్రజలు సుఖ సంతోషాలతో రాష్ట్రమంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని అబ్దుల్లాపూర్మెట్ మాజీ ఎంపిటిసి 2 తాటిపల్లి సామ్య రమేష్ గౌడ్ తెలిపారు.

## ఆదర్శ కిరణం 2025 క్యాలెండర్ ను

### ఆవిష్కరించిన ఎంపీ ఈటెల రాజేందర్



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్): ఆదర్శ కిరణం 2025 క్యాలెండర్,నూతన సంవత్సర సంచిక, ఆదర్శ కిరణం మాస పత్రిక నూతన సంచికను మార్కెట్లోకి ఎంపీ ఈటెల రాజేందర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ,బీసీ వర్గాల ప్రజలు తల ఎత్తుకొని బ్రతకాలి, బానిసలుగా బ్రతకకూడదని హితవు పలికారు. ప్రశ్నించే తత్వాన్ని పోరాటం ఎత్తుకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కిరణం బీసీల మాసపత్రిక ఎడిటర్ వంగాల బాలరాజు గౌడ్ తో పాటు ఆదర్శ సంస్థల మేనేజర్ మంజుల గౌడ్, వెంకటాపురం సంఘం నిర్వాహకురాలు నిర్మల పద్మశాలి, ప్రొఫెసర్ దాసి సాంబయ్య పద్మశాలి, అంజన్ గౌడ్,చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ నాయకుడు చుక్క దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## విమానాశ్రయంలో డ్రైవర్లు, కార్మికుల కోసం మెగా ఐ కేర్ శిబిరం..

### -మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారం





ప్రజావినికిడి, (శంషాబాద్):డిసెంబర్ 31,శంషాబాద్ జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డ్రైవర్లు, కార్మికుల కోసం మెగా ఐ కేర్ శిబిరం నిర్వహించారు.

జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం,రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్, మ్యాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్స్ సహకారంతో 2024 డిసెంబర్ 27,28 తేదీల్లో మెగా ఐ కేర్ క్యాంపును నిర్వహించింది. ఈ ప్రత్యేక చొరవ దృవర్లకు అలాగే వివిధ ఏజెన్సీలకు అనుబంధంగా ఉన్న వారితో పాటు స్వతంత్ర ఆపరేటర్లకు, విమానాశ్రయ పర్యావరణ వ్యవస్థలోని కార్మికులకు ప్రత్యేకంగా సేవలందించింది. ఈ శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు,డిస్కౌంట్ కళ్లద్దాలు,కీలక ఆరోగ్య విద్యను అందించారు. భద్రతను ప్రోత్సహించడానికి, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ద్వారా జీఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం తన శ్రామిక శక్తి శ్రేయస్సు పట్ల నిబద్ధతను హైలైట్ చేస్తుందని అన్నారు.

## బహిరంగ ప్రదేశంలో చెత్తను కాల్చడం నిషేధం..

**- కాలుష్య నియంత్రణ మండలి వారు విడుదల చేసిన పోస్టర్లను విడుదల చేసిన**

**- నార్సింగి మున్సిపల్ చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**

**-నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి..**




ప్రజావినికిడి (శంషాబాద్): డిసెంబర్ 31, తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి వారి విడుదల చేసిన పోస్టర్లను నార్సింగి పురపాలక సంఘం చైర్పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి విడుదల చేశారు. బహిరంగ ప్రదేశంలో చెత్తను కాల్చడం నిషేధమని కాల్చవద్దని కాలుస్తే 5000, జరినామాను విధించడం జరుగుతుందని అన్నారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన పోస్టర్లను చైర్పర్సన్ నాగపూర్ణ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, టిపిఎస్ మణిహారిక, డి నరేష్,ఏఈ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ లచ్చిరాం,నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 30 సంవత్సరాల తరువాత

## కలుసుకున్న అలనాటి విద్యార్థులు..

### 1993-1994బ్యాచ్ బాటసింగారం గ్రామ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..







ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్): అబ్దుల్లాపూర్మెట్ మండలం బాటసింగారం గ్రామంలో మంగళవారం రోజున జిల్లా పరిషత్తు ఉన్నంత పాఠశాల ఆవరణంలో 1993 / 1994 పదవ తరగతి 30 సంవత్సరాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 30 సంవత్సరాల తర్వాత మేమందరం ఇక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ స్కూల్ని గుర్తు చేసుకొని అలనాటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని మళ్లీ అలనాటి రోజులు రావని చిన్ననాటి స్నేహం మరువలేనిదని ఎవరు ఎంత పెద్ద పొజిషన్లో ఉన్న ఆ చిన్ననాటి తీపి గుర్తులు మర్చిపోలేని రోజులని 30 సంవత్సరాల తర్వాత మనందరం ఇక్కడ కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు కష్టనష్టాలలో మనందరం ఐక్యతగా ఉండాలని ఎవరికి ఏ కష్టం వచ్చినా మనందరం కలిసి ఆదుకోవాలని మా గురువులు మాకు విద్య బోధనలు చక్కటి క్రమశిక్షణ నేర్పినందుకు మా గురువులందరికీ పాదాభివందనం చేస్తున్నానని అన్నారు. అనంతరం ఒకరిని ఒకరు శాలువాతో సన్మానించుకొని విద్య నేర్పిన గురువులను సన్మానించి శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్. శంకర్,నరేష్, భాస్కర్,రాజు,వెంకటేష్ కృష్ణారెడ్డి,రమాదేవి, శారద,బాల శివుడు, మాధవరెడ్డి, ఇస్రాట్ పూర్వ విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# భారతదేశంలో ఫాసిజం పెరుగుదల..

ప్రజావినికిడి, (ముషీరాబాద్) : అరవింద్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలోమేధావులు, కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాఆనంద్ సింగ్ రాసిన "భారతదేశంలో ఫాసిజం పెరుగుదల' పై మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందు భారతదేశంలో మతతత్వం పెరుగుదల పై అనేక వ్యాఖ్యలు,ఉత్పత్తి సంబంధాలను, ఉత్పత్తి విధానాన్ని పెట్టుబడిదారీ వ్యవస్థగా గుర్తించడం, ఎంతో అవసరమన్నారు. అప్పుడే మనం ఫాసిజానికి వ్యతిరేకంగా సరైన శ్రామికవర్గ వ్యూహం నిర్మించగలుగతామని తెలిపారు. అర్థికావాదం,ట్రేడ్ యూనియనిజం, సంస్కరణవాదం, అరాచక-సిండికలిజం విప్లవోద్యమాన్ని నిస్సారం చేయడమే కాక,అడ్డుకుంటాయి అని,వాటిని పోరాడటం ఎంతో అవసరం అని ఆనంద్ మరోసారి వివరించారు.




అనంతరం'ఫాసిజంపై మార్క్సిస్టు చరిత్ర - రచన ఒక విమర్శనాత్మక పునఃపరిశీలన'పై రాజకీయ కార్యకర్త, ఢిల్లీ స్టేట్ అంగన్వాడి వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివాని కౌల్ మాట్లాడుతూ, ఫాసిజం అనే దృగ్విషయాన్ని సరిగ్గా, సిద్ధాంతపరంగా అర్థం చేసుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. దాన్ని ప్రతిఘటించడానికి, ఉనికిలో ఉన్న రాజకీయార్థిక పరిస్థితులకు,చారిత్రక స్థితులకు మధ్య సంబంధాలను శాస్త్రీయంగా,వస్తు గతంగా వెలికి తీయాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు.

ఆస్ట్రేలియా ఆసియా వర్కర్ లింక్స్ (ఎఎ డబ్ల్యూఎల్) నుండి జీసేలే అన్నా, రాజకీయ కార్యకర్త సన్నీ సింగ్,ప్రముఖ కవయిత్రి రాజకీయ కార్యకర్త కాత్యాయని వివరించనున్నట్టి తెలిపారు.

దీనితో పాటు,వివిధ రాష్ట్రాల నుండి అనేక మంది ప్రముఖ కార్యకర్తలు, మేధావులు, రచయితలు, ప్రొఫెసర్లు ఈ కార్యక్రమానికి హాజరవుతారని అన్నారు. ఈసమాజంలోని మెజారిటీ ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సవాళ్ళపై వామపక్ష మేధావి, రాజకీయ కార్యకర్త అరవింద్ సింగ్ స్మృతిలో అరవింద్ మెమోరియల్ ట్రస్ట్ సెమినార్లు నిర్వహిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రైతులు కూడాను ఉద్యోగస్తులే, కావున గౌరవ వేతనం ఇవ్వవలసిందే..

### - పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్): పది ఎకరాల వరకు, ప్రతి రైతుకు,రైతు భరోసా ఇవ్వాలి. ఇప్పటికే రైతు "రుణమాఫీ" విషయంలో చాలామంది రైతులు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు.కావున రైతుల శాపాలకు ఈ ప్రభుత్వం బలి కాకూడదనుకుంటే "రైతే రాజు"అనే దానికి విలువనిస్తూ,రైతును రాజుగా నిలబెట్టవలసిన అవసరము, ఆవశ్యకత ఈ ప్రభుత్వంపై ఎంతగానో ఉంది.

జై జవాన్,జై కిసాన్ అని రైతులను ఎంతగానో గౌరవించారు. మన స్వర్గీయ గౌరవ మాజీ భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 77 సంవత్సరాల మన స్వతంత్ర భారతదేశంలో, ఇప్పటికీ రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూనే ఉన్నారు. ఇది మనకు సిగ్గుచేటే. ఇంతగా రైతులు చితికి పోనీకే, రైతులు ఆత్మహత్యలు చేసుకోనీకె కారణము మన ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాలు అలాగే నిర్లక్ష్యమే

పంటలు పండించి, అందరికీ పొట్ట నింపే రైతులు,సుఖంగా సంతోషంగా ఉన్నప్పుడే రాష్ట్రము, దేశము అభివృద్ధి చెందినట్లుగా భావించాలి. రైతులు ఎప్పుడైతే కంటి నిండా నిద్రపోతారో, ఎప్పుడైతే తన సంతానానికి చీకు చింత లేని జీవితాన్ని ఇస్తారో,అప్పుడే రైతే రాజు అనేదానికి విలువ,గౌరవము లభించును. కావున వ్యవసాయం




కూడా ఒక గౌరవప్రదమైన పనిగా భావించి, వ్యవసాయం చేస్తున్న రైతులను కూడా ఉద్యోగస్తులుగా గుర్తిస్తూ,గౌరవ వేతనం ఇవ్వవలసిందేనని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రభుత్వానికి సూచన చేస్తున్నాడు. అపుడే రైతులకు భవిష్యత్తు,గౌరవము, రక్షణ దొరుకును. కావున వ్యవసాయ భూములు ఉన్న ప్రతి రైతుకు, రైతు భరోసా ఇవ్వవలసిందే. ఒక ఎకరా ఉన్న రైతుకు ఒక ఎకరాకు రైతు భరోసా,10ఎకరాల పైన ఎంత ఉన్నా,ఆ రైతుకు10ఎకరాల వరకు రైతు భరోసాను ఇవ్వవలసిందే. ఈ విషయంలో పేదవారు, బడుగు వారు, ధనికులు అనే భేదాభిప్రాయం లేకుండా ప్రతి ఒక్కరికి రైతు భరోసా ఇవ్వాలి. రైతు భరోసాతో పాటు విత్తనాలను, ఎరువులను ఉచితంగా ఇవ్వాలి. నిస్వార్థంగా ఎంతగానో శ్రమించే రైతులకు,ఈ ప్రభుత్వము నేను ఉన్నాను అనే మనోధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని ఇవ్వవలసిన ఆవశ్యకత ఎంతో ఉంది. అప్పుడే రైతుల ఆత్మహత్యలు తగ్గునని పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రస్తుత ప్రభుత్వానికి మరో సూచన చేస్తున్నాడు.

ముఖ్యంగా రైతులకు తమ ఉత్పత్తులపై, ధరలను నిర్ణయించుకొని ఎవరికైనా లేదా ప్రభుత్వానికి అమ్ముకునే స్వేచ్ఛ, స్వతంత్రాలను మరియు అధికారాలను ఇవ్వాలని,పీపుల్ ప్రొటెక్షన్ పార్టీ అధినేత సదానంద రెడ్డి మీడియా ముఖంగా రైతుల (పంటలు పండించే ఉద్యోగస్తులు)తరపున సవినయంగా, ప్రభుత్వానికి సూచన చేస్తున్నాడు. కావున అందరూ ఆలోచించండి, రైతులకు ఒక శాశ్వత పరిష్కారము దొరకును అని ఆయన అన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
నూతన సంవత్సరం-2025 సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు. 2024 సంవత్సరంలో రాష్ట్రంలో 6 గ్యారెంటీల అమలు, కులగణన,రీజినల్ రింగ్ రోడ్డు, రైతురుణమాఫీ, సన్నాలకు బోనస్ అమలుతో పాటు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని.. రాబోయే రోజుల్లో మరింత శ్రమించి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలంతా పాడిపంటలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. యువత నూతన సంవత్సర సంబరాల్లో సంయమనం పాటించాలని, వేగంగా బైకులు నడపడం వంటి చర్యలకు దూరంగా ఉండాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన.. యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సలివేంద్రి శ్రీకాంత్ రెడ్డి..



ప్రజావినికిడి (శంషాబాద్): డిసెంబర్ 31, శంషాబాద్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సలివేంద్రి శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో మంగళవారం ఉదయం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.



## మనస్వి జన్మదిన వేడుకలలో పాల్గొన్న

### చౌదరిగూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్..

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..



ప్రజావినికిడి (శంషాబాద్), డిసెంబర్ 31, రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రం సుల్తాన్ పల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీకాంత్ మానస కూతురు మనస్వి, జన్మదిన వేడుకల్లో చౌదరిగూడ మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ చిన్నారి మనస్వి ని ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చాకలి గణేష్, కమ్మదనం వినోద్ గౌడ్, కటికల శ్రీధర్, చందు,యూ టయ వై శివ వినయ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరి చేయండి..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి ని కోరిన ఎమ్మెల్యే



షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి ని కోరారు. క్క నియోజకవర్గాలైన పరిగి,జడ్చర్ల తో పాటు షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కాలేజీ లేనందున నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లి ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న షాద్ నగర్ లో మైక్రోసాఫ్ట్,పిఎన్జి లాంటి పెద్ద సంస్థలు తమ కార్యాలయాలు స్థాపించి ఐటీ రంగాన్ని షాద్ నగర్ కు విస్తరించిన నేపథ్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తే చాలామంది విద్యార్థులు విద్యను అభ్యసించి పెద్ద కంపెనీలలో సులువుగా కొలువులు సాధించే అవకాశం ఉంది. కాబట్టి ఇంజనీరింగ్ కళాశాలలో మంజూరీ కై సహకరించగలరని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థనను స్వీకరించిన చైర్మన్ షాద్ నగర్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కళాశాల కోసం కమిటీని వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని తెలిపారు.

## జలమే సమస్త జీవకోటికి జీవనాధారం..

### డాక్టర్ జాల సత్యనారాయణ, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి...





ప్రజావినికిడి,( ఎల్బీనగర్):డిసెంబర్31 హుడా కాలనీ స్వాతిశిఖర అపార్ట్మెంట్ ఆవరణలో జలమండలి,సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అనంతరం ఇంకుడు గుంత నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ విచ్చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జలమే సమస్త జీవకోటికి జీవనాధారం కాబట్టి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని అదేవిధంగా నిపుణుల అంచనాల ప్రకారం 2040 నాటికి ప్రపంచం నీటి కొరతతో అల్లాడే పరిస్థితులు ఉన్నాయంటున్నారు కావున నీటి వృధా ను అరికడుతూ,భూగర్భ జలాల పెంపు కోసం జల సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా ఒడిసి పట్టుకోవాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి కాలనీ వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సన్యాసిరావు,మేనేజర్ ప్రవీణ్,హుడా కాలనీ ప్రెసిడెంట్ అనురూప్ రాజా,సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ సేవారత్న టి సురేందర్,స్వాతి శిఖర అపార్ట్మెంట్ జనరల్ సెక్రటరీ బి ధీరజ్,వైస్ ప్రెసిడెంట్ ఎంబి ఆచారి,హరికృష్ణ, నవీన్,హుడా కాలనీ లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ భరత్ రాజ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు..

### - ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర(2025) శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ సంవత్సరం అందరి కుటుంబాల్లో ఆనందం వెల్లివిరావలని వ్యక్తం చేశారు. అలాగే మనం అనుకున్న పనులు త్వరగా నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాబోయే రోజుల్లో ఈ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మరింత దూసుకుపోతుంది అని తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు ఇక కొత్త హంగులు



ప్రజావినికిడి,(హైదరాబాద్):
కార్పొరేట్ స్థాయిలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు శాశ్వత భవనాలు నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పా రు. దశల వారీగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పున ర్ వ్యవస్థీకరణ చేపడతామన్నారు. మంగళవారం హై దరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహా యం రఘురామరెడ్డితో కలిసి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్లతో మంత్రి సమావేశమయ్యారు. సమావేశం లో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాం ప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలను గంటల తరబడి వెయిట్ చేసే పరిస్థితి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో చాలా వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేవని, అలాంటి వాటికి త్వరలోనే సొంత భవనాలు నిరిస్తామన్నారు. వాటి కోసం భూములు గుర్తించాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్ ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామన్నారు.
మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఉప్పల్ లో, రంగారెడ్డి జిల్లాకు సంబంధించి కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఫోర్త్ సిటీలో, గండిపేట, శేరిలింగంపల్లి, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయం, మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మిస్తున్నామని ఈ నెలలోనే దీనికి శంకుస్థాపన జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఒక మోడల్ గా ఉంటుందన్నారు. హైదరాబాద్ జిల్లాకు సంబంధించి బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, గోల్కొండ మూడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను షేక్ పేట్ ప్రాంతంలో ఒకేచోట నిర్మించాలని నిర్ణయించామని తెలిపారు. మొదటి దశలో నిర్మించే సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు కనీసం మూడు ఎకరాల్లో ఉంటుందని పది నుండి పదిహేను వేల స్క్వేర్ ఫీట్లలో భవన నిర్మాణం ఉంటుందని వెయిటింగ్ హాలు, తాగునీటి సదుపాయం, విశాలమైన పార్కింగ్ వంటి వసతులు ప్రధానంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని అధికారులకు సూచించారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన రాచకొండకమిషనర్..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ ఆర్.లచ్చిరాం, మరియు స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి.కృష్ణ లను సీపీ శ్రీ సుధీర్ బాబు,ఐపీఎస్ ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పదవీ విరమణ పొందే అధికారులు మరియు సిబ్బంది సంక్షేమం కోసం కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేసిన పెన్షన్ డెస్క్ ద్వారా ఈరోజు పదవీ విరమణ పొందిన లచ్చిరాం కి తక్షణమే పెన్షన్ సౌకర్యం మంజూరు చేయడం పట్ల లచ్చిరాం గారు సంతోషంతో సిపి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్,డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి,ఎస్టేట్ ఆఫీసర్ ఆర్.ఐ నాయుడు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# సావిత్రి పట్నాల కు బెస్ట్ సోషల్ వర్క్ ఆఫ్ ద ఇయర్ 2024 నేషనల్ అవార్డు..

## అవార్డులు సేవలను ప్రోత్సహిస్తు గుర్తింపునిస్తాయి..







ప్రజావినికిడి,(ఎల్బీనగర్): డిసెంబర్31, నగరం లోని తెలంగాణ సారస్వత పరిషత్ (తిలక్ రోడ్ బొగ్గులకుంట అబిడ్స్) లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కల్చరల్ ప్రోగ్రామ్స్ అండ్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సావిత్రి పట్నాల పిలవడం జరిగింది. ఈ సంవత్సరం తను చేసిన సేవా కార్యక్రమాలకు గాను నిరుపేద కుటుంబాలకు అహర్నిశలు అండగా ఉండి వాళ్ళ జీవితాలకి ఒక అద్భుతమైన సలహా సూచనలతో పాటు ఉండగా తోడుగా నీడగా ఉండి ఎంతోమంది జీవితాలకు వెలుగు నింపినటువంటి సావిత్రి పట్నాల కి బెస్ట్ సోషల్ వర్క్ ఆఫ్ ద ఇయర్ 2024 నేషనల్ అవార్డుని ఇచ్చి సత్కరించడం జరిగింది. మోటివేషనల్ స్పీకర్ ఒక గొప్ప వ్యాఖ్యాతగా కూడా ఆమె సమాజానికి పరిచయం అయ్యారు అని తెలిపారు.మహిళలకి జరుగుతున్న అన్యాయాల మీద కూడా పోరాడిన వ్యక్తి ఎన్నో కుటుంబాల సమస్యలను ఆమె ముందుకి తీసుకొచ్చినప్పుడు చక్కటి సలహా సూచనలతో పరిష్కరించారు.ఎంతో గొప్ప నేర్పు సమర్థత సామర్థ్యత ఓర్పు ఉన్నటువంటి వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే అది సావిత్రి అని చెప్పాలి అన్నారు. చాలా ధైర్యసాహసాలతో అన్యాయాన్ని ఎదిరించి నిలబడే గొప్ప వ్యక్తిత్వం ఉన్న మనిషి.నిస్వార్థమైన సేవాను అందిస్తున్నారు. భారతదేశంలో ఒక వజ్రాభరణం గా పుట్టినటువంటి మహిళా భరణం సావిత్రి కి బెస్ట్ సోషల్ వర్కర్ గా ఈ సంవత్సరం అందుకుంటున్న సందర్భంగా ఆమెకి హృదయపూర్వక అభినందనలు మనం ఫౌండేషన్ అధ్యక్షులు చక్రవర్తి,కమిటీ మెంబర్స్ అందరూ కూడా అభినందనలు తెలియజేశారు.

# ఉమ్మడి ఆదిలాబాద్‌ను వణికిస్తున్న పులులు

## పులల సంచారంతో గ్రామీణ ప్రాంతంలో భయాందోళనలు

నిర్మల్, హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలో చిరుతపులి సంచారం కలకలం సృష్టించింది. మంగళవారం తెల్లవారుజామున మండలంలోని కాల్వ లక్ష్మీనర సింహ స్వామి ఆలయం సమీపంలో నిర్మల్-భైంసా జాతీయ రహదారిపై వాహనదారులకు చిరుతపులి కనిపించింది. దీంతో తమ సెల్‌ఫోన్లలో చిరుతను బంధించారు. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. కాగా, చిరుత సంచారంతో సమీపంలోని గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పులులు వణికిస్తున్నాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో గతంలో ఉన్న రెండు పులులు కాస్తా.. 11కు పెరగడంతో ఇదిగో పులి.. అదిగో టైగర్ అన్న హెచ్చరికలతో స్థానికులు జంకుతున్నారు. పులుల భయంతో రోజువారీ పనులకు వెళ్లేందుకు అటవీ సమీప గ్రామాల ప్రజలు భయపడుతున్నారు. తాజాగా ఎర్రగుంట గ్రామశివారులో అటవీ అధికారులు పులి కదలికలను గుర్తించారు. మంచిర్యాల జిల్లా ముల్కల్లబీట్ పరిధిలోనూ మరో ఆడపులి సంచారాన్ని కనిపెట్టారు. ఇక్కడే మరో ఆడపులి ట్రాప్‌కెమెరాకు చిక్కింది. ఇదే ఏరియాలో మరో మగపులి సంచరిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. మందమర్రి, అందుగులపేట, తాండూరు మండలం నీలాయిపల్లి సమీపంలో పులి సంచారం కలకలం రేపుతోంది. బొంబాయిగూడ గ్రామ శివారులోని ఉచ్చమల్లవాగుతోపాటు సమీప పంటచేలల్లో మేకలకాపరులు పులి పాదముద్రలను చూసినట్టు తెలిపారు. పులల సంచారంతో అలర్ట్ అయిన అటవీశాఖ అధికారులు గ్రామాల్లో చాటింపు వేయిస్తూ అప్రమత్తం చేస్తున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# కిమ్స్‌లో బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి సీతక్క



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
సంధ్యా థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క మంగళవారం పరామర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీతో కలిసి కిమ్స్ ఆసుపత్రిని ఆమె సందర్శించి శ్రీతేజ్ కి చికిత్స అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి శ్రీ తేజ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని చూసి భావోద్వేగానికి లోనైనా మంత్రి సీతక్క శ్రీతేజ్ తండ్రికి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి సీతక్క సినిమా రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మరణించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడిందని,వెంటిలేటర్ చికిత్స నుంచి శ్రీతేజ్ బయటకి వచ్చాడని అన్నారు. శ్రీతేజ్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని నియమించి శ్రీతేజ్ కు అందుతున్న చికిత్సను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుని బయటికి రావాలని కోరుకుంటున్నామని అన్నారు. డాక్టర్లు స్పెషల్ కేర్ తీసుకొని మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించామని తెలిపారు. శ్రీతేజ్ సంతోషంగా బయటికి వస్తాడు అన్న నమ్మకం ఉందని అన్నారు. శ్రీ తేజ్ ప్రాణాలను కాపాడేందుకు ఇటు ప్రభుత్వంచ, అటు డాక్టర్లు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. శ్రీతేజ్ త్వరగా కోలుకుంటాడన్న ఆశతో ఉన్నామని పేర్కొన్నారు.

# అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి

### రైతులను రాబందుల్లా దోపిడీ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని వర్గాలను నట్టేట ముంచుతుందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయకపోగా కాంగ్రెస్ రాబందులు ఉల్టా రైతులనే దోపిడీ చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. జోగులాంబ జిల్లా ఐజ మండలంలో ఆర్డీఎస్ కెనాల్ కింద పండించిన వరి ధాన్యాన్ని గవర్నమెంట్ ఐకేపీ సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తున్నారు. చాలా చోట్ల మహిళా సమాఖ్య అధ్యక్షురాళ్ల అకౌంట్‌ను తమ గుప్పిట్లో పెట్టుకొని ఇదే అదనుగా ఐకేపీ సెంటర్ల దగ్గర కాంగ్రెస్ నాయకులు రైతులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారు. క్వింటాల్‌కు నాలుగు కిలోల చొప్పున తక్కువ తూకం వేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఒక ఎకరం 30 క్వింటాలు దిగుబడి వస్తుంది.. కావున క్వింటాల్‌కి నాలుగు కిలోల చొప్పున తీసివేస్తే ఒక ఎకరం మీద రైతు రూ. 3500లు నష్టపోతున్నారు. మళ్లీ హమాలీ పేరిట క్వింటాల్ చొప్పున రూ. 46 వసూలు చేస్తున్నారు. ఈ లెక్క ప్రకారం సగటున ఒక ఎకరానికి ఐకేపీ సెంటర్ల ద్వారా గవర్నమెంట్‌కి విక్రయిస్తే రూ. 4880లు రైతులు నష్టపోతున్నామని ఇక్కడి రైతులు ఆవేదన చెందుతున్నారని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. కేసీఆర్ గవర్నమెంట్‌లో ఎకరాకు పెట్టుబడి సహాయంగా రూ. 5000 అందజేస్తే రేవంత్ రెడ్డి గవర్నమెంట్‌లో ఉల్టా ఎకరాకు రూ. 4880 నష్టపోతున్నారు. మొత్తం రైతుల నుండి దోచుకున్న సొమ్ము ఎకరాకు దాదాపు పదివేల రూపాయలన్న మాట! ఇట్ల గుట్టు చప్పుడు కాకుండా తెలంగాణ రైతులను ఇంకా ఎన్ని చోట్ల దోచుకుంటున్నారో ఈ కాంగ్రెసు కేడీలు! ఒక కన్నేసి ఉంచండి. రైతన్నలారా, తస్మాత్ జాగ్రత్త!! అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# భారీగా పెరిగిన మద్యం అమ్మకాలు



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
న్యూ ఇయర్ వేళ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. నిన్న ఒక్కరోజే మద్యం అమ్మకాల ద్వారా రూ. 402 కోట్ల 62 లక్షల ఆదాయం రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరింది. డిసెంబర్ 31 నేపథ్యంలో నిన్నటి నుంచే బెవరేజ్ శాఖ నుంచి భారీగా కొనుగోళ్లు జరుగుతున్నాయి. ఇప్పటికే మద్యం దుకాణాలకు భారీగా లిక్కర్ చేరింది. నిన్న 3,82,265 కేసుల లిక్కర్, 3,96,114 కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇవాళ లిక్కర్ అమ్మకాలు మరింత పెరిగే అవకాశం ఉంది.
డిసెంబర్ 31న వైన్స్ షాపులు సమయ వేళలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్ధరాత్రి వరకు వైన్ షాపులు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అలాగే బార్‌లు, రెస్టారెంట్‌లు కూడా తెల్లవారుజామున 1:00 గంటల వరకు తెరిచి ఉంచేందుకు అనుమతి ఇచ్చింది ప్రభుత్వం. ఈ మార్పులను ధృవీకరిస్తూ ఎక్సైజ్ శాఖ శనివారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.

# పట్నం నరేందర్‌రెడ్డికి నోటీసులు



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి: కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి బొంరాస్‌పేట పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాంగ్రెస్ నేత శేఖర్‌పై రోటిబండ తండావాసులు దాడి చేసిన ఘటనలో జనవరి 2న విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఇప్పటికే రోటిబండ తండా ఘటనలో పట్నం నరేందర్ రెడ్డికి హైకోర్టు షరతులతో కూడి బెయిల్ ఇచ్చింది. అయితే బెయిల్‌పై ఉండి కూడా షరతులను ఉల్లంఘిస్తూ ప్రెస్ మీట్ పెట్టారని బొంరాస్‌పేట పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎల్లుండి విచారణకు రావాలని మాజీ ఎమ్మెల్యేకు నోటీసులు పంపించారు.

# కొత్త సంవత్సరం రోజున కెటిఆర్ ను బాధ పెట్టవద్దు:మంత్రి కోమటిరెడ్డి



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి:
ఫార్ములా ఈ-కార్ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పెట్టుకున్న క్వాష్ పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు ఈరోజు విచారించింది. సుదీర్ఘ వాదనల అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. తీర్పు ఇచ్చేంత వరకు కేటీఆర్ ను అరెస్ట్ చేయవద్దని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందిస్తూ కొత్త సంవత్సరం రోజున కేటీఆర్ ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ ను ఎంజాయ్ చేయనివ్వాలని చెప్పారు.ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని, జనవరి 3, 4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు. నల్గొండ జిల్లా ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ అని కోమటిరెడ్డి చెప్పారు. 4 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్ట్ నీరు ఇస్తుందని అన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పని చేయరని, కాంట్రాక్టర్లు పని చేయకపోతే మంత్రికి చెప్పాలని సూచించారు. అధికారులు సీరియస్ గా పని చేస్తే ప్రాజెక్టును అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చని చెప్పారు. ఎస్ఎల్బీసీ ఒక వరల్ వండర్ అని, ఇది పూర్తయితే ప్రపంచమంతా వచ్చి చూస్తుందన్నారు.

# మహనీయులను అవమానించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉంది : కేటీఆర్



హైదరాబాద్: డిసెంబర్ 31 ప్రజావినికిడి: కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ పర్యటనపై కేటీఆర్ మండిపడ్డారు. దేశం కోసం సర్వస్వం ధారపోసిన నేతలను అవమానపరిచే డీఎన్ఏ కాంగ్రెస్‌లోనే ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే మహనీయులను అవమానపరచడం అని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతితో దేశం మొత్తం విషాదంలో మునిగిపోయిన ఈ సమయంలో.. రాహుల్‌గాంధీ వియత్నాం పర్యటనకు వెళ్లడం ఆశ్చర్యకరంగా ఉందని కేటీఆర్ అన్నారు. గతంలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ చేసిన అవమానాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని పేర్కొన్నారు. తమ పార్టీ, దేశం కోసం తమ జీవితాలను ధారపోసిన మహనీయులను అమానించడం కాంగ్రెస్‌కు అలవాటే అని విమర్శించారు.



# 'అన్‌స్టాపబుల్' షో షూటింగ్‌లో పాల్గొన్న రామ్‌చరణ్..!

నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా చేస్తున్న ప్రముఖ టాక్ షో అన్‌స్టాపబుల్‌కు ఎంతటి ప్రజాదరణ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైనశైలిలో గెస్టులను ఇంటర్వ్యూ చేస్తూ బాలయ్య అదరగొడుతుంటారు. ఇప్పటికే మూడు సీజన్లు పూర్తి చేసుకున్నీ ఈ టాక్ షో.. ఇటీవలే నాలుగో సీజన్ ప్రారంభించింది. ఇక ఈ షోలో తమ సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ప్రముఖ నటులు విచ్చేసి సందడి చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో వెంకటేశ్, అనిల్ రావిపూడి, నిర్మాత సురేశ్ బాబు పాల్గొని సందడి చేశారు. ఇక ఈ టాక్ షోలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా సందడి చేయబోతున్నారు. తాజాగా ఈ ఎపిసోడ్ విషయమై కీలక అప్ డేట్ కూడా వచ్చింది. 'ఆహా' ఓటీటీ సంస్థ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా అధికారిక ప్రకటన చేసింది. 'ఒరేయ్ చిట్టి .. బాబు వస్తున్నాడు .. రీసౌండ్ ఇండియా అంతా వినిపించేలా చేయండి' అంటూ ఆహా 'ఎక్స్' ద్వారా ప్రకటించింది. దీంతో నందమూరి, మెగా అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, జనవరి 10న విడుదలవుతున్న 'గేమ్ ఛేంజర్' మూవీ ప్రమోషన్‌లో భాగంగా చరణ్ అన్ స్టాపబుల్ షోకు విచ్చేస్తున్నట్లు సమాచారం. ఇక రామ్ చరణ్ ఈ టాక్ షో షూటింగ్‌కి వెళ్తున్న ఫొటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. తన కారు నుంచి దిగి షూటింగ్ లో పాల్గొనేందుకు గ్లోబల్ స్టార్ వెళ్తుండడం ఫొటోల్లో ఉంది. ఈ సందర్భంగా అక్కడి వారికి రామ్ చరణ్ అభివాదం చేయడం ఫొటోల్లో కనిపించింది. దీంతో నందమూరి, మెగా అభిమానులు ఈ ఎపిసోడ్ ఎప్పుడు ప్రసారం అవుతుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జాన్వీ హృదయాన్ని కదిలించిన చిత్రమిది!

ఇటీవల రిలీజ్ అయిన కోలీవుడ్ చిత్రం అమరన్ భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. శివ కార్తికేయన్, సాయి పల్లవి జంటగా నటించిన చిత్రం బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. శివ కార్తికేయన్ కెరీర్ లో తొలి భారీ చిత్రమిది. తమిళ్ తో పాటు తెలుగు ఆడియన్స్ ను మెప్పించిన చిత్రంగా నిలిచింది. మేజర్ వరదరాజ్ ముకుందన్ జీవిత కథ ఆధరంగా రాజ్ కుమార్ పెరియా స్వామి కమర్శియల్ గా మలిచిన తీరు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఈ విజయంలో రాజ్ కుమార్ కి బాలీవుడ్ లో కూడా మంచి అవకాశాలు వస్తున్నాయి. ఈ చిత్రాన్ని కమల్ హాసన్ తన సొంత బ్యానర్లో నిర్మించడం మరో విశేషం. తాజాగా ఈ చిత్రాన్ని అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తె జాన్వీ కపూర్ నెట్ ఫ్లిక్స్ లో వీక్షించి తన రివ్యూను కూడా పంచుకుంది. %-% సినిమా చాలా ఆలస్యంగా చూసాను. కానీ ఈ ఏడాదిని ఓ మంచి సినిమాతో ముగిస్తున్నాను అని పేర్కొంది.సినిమాలో ప్రతీ సన్నివేశం భావోద్వేగంతో నిండి ఉంది. సినిమా నా హృదయాన్ని కదలించింది. ఎమోషన్స్ నా హృదయాన్ని బరువెక్కించాయంది. శివ కార్తికేయన్, సాయి పల్లవని నటనను ప్రశంసించింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. జాన్వీ కపూర్ దేవర సినిమాతో టాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ అందుకుంది. ఆ సినిమా సెట్స్ లో ఉండగానే రామ్ చరణ్ సరసన ఛాన్స్ అందుకుంది. అయితే జాన్వీ కోలీవుడ్ ఎంట్రీ ఎప్పుడు అన్నది ఇంకా డిసైడ్ అవ్వలేదు. ప్రస్తుతానికి టాలీవుడ్, బాలీవుడ్ చిత్రాల్లోనే కొనసాగే ప్రణాళికతో ముందుకెళ్తుంది. మామ్ లా అమ్మడు అన్ని భాషల్లోనూ నటించాలనే ఆశతోనూ ఎదురు చూస్తోంది. అయితే అందుకు డాడ్ బోనీ కపూర్ గ్రీన్ సిగ్నెల్ ఇవ్వాలి. ఆయన సూచనలు సలహాల మేరకే ఎంపికలు జరుగుతున్నాయి.





# 21వ శతాబ్దపు ప్రపంచ అత్యుత్తమ నటుల జాబితాలో ఇండియా నుంచి ఇర్ఫాన్ ఖాన్‌చోటు!



21వ శతాబ్దపు 60 మంది ఉత్తమ నటుల జాబితాను బ్రిటీష్ ఆన్ లైన్ మీడియా సంస్థ 'ది ఇండిపెండెంట్' విడుదల చేసింది. ప్రపంచంలోనే అత్యుత్తమ నటుల జాబితాలో ఇండియా నుంచి కేవలం ఒకే ఒకరికి చోటు దక్కింది. అమితాబ్, షారుక్, కమలహాసన్ లాంటి నటులకు కూడా ఈ జాబితాలో స్థానం దక్కలేదు. ఈ లోకంలోనే లేని ఇర్ఫాన్ ఖాన్ కు ఆ ఘనత దక్కింది. 60 మంది ఉత్తమ నటుల జాబితాలో ఇర్ఫాన్ ఖాన్ కు 41వ స్థానం దక్కింది. 2020 ఏప్రిల్ 29న ఇర్ఫాన్ ఖాన్ మృతి చెందారు. న్యూరో ఎండోక్రైన్ ట్యూమర్ అనే వ్యాధి కారణంగా ఆయన చనిపోయారు. ఈ వ్యాధికి చికిత్స కోసం ఇర్ఫాన్ ఖాన్ కొన్ని నెలల పాటు యూకేలో ఉన్నారు. ఆయన పూర్తిగా కోలుకుంటారని అందరూ భావించారు. యూకేలో చికిత్స తీసుకుని ఇండియాకు తిరిగి వచ్చిన తర్వాత ఆయన ముంబైలోని వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. తాను చివరగా నటించిన 'ఆంగ్రేజీ మీడియం' షూటింగ్ సమయంలో కూడా అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. దీంతో, కొన్ని రోజుల పాటు బ్రేక్ తీసుకుని... ఆ తర్వాత షూటింగ్ పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన అనారోగ్యం నుంచి కోలుకోలేకపోయారు. చికిత్స పొందుతూనే 2020 ఏప్రిల్ 29న కన్నుమూశారు.

# డ్రగ్స్ వద్దే వద్దు

## డార్లింగ్ ప్రభాస్ సందేశం



డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. డ్రగ్స్ వలన జరిగే అనర్థాలను వీడియోలో వివరించారు. 'లైఫ్‌లో మనకు బోలెడన్ని ఆనందాలు.. కావాల్సినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. మనల్ని ప్రేమించే, మనకోసం బతికేవాళ్లు మనకున్నారు. అలాంటప్పుడు జీవితాన్ని నాశనం చేసే డ్రగ్స్ మనకు అవసరమా? డార్లింగ్స్.. ఇక నుంచి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు నో చెప్పండి. ఎవరైనా డ్రగ్స్‌కు బానిసలైతే 8712671111 నెంబర్‌కు కాల్ చేసి చెప్పండి. డ్రగ్స్ బాధితులకు తెలంగాణ ప్రభుత్వం తప్పకుండా అండగా ఉంటుంది. బాధితులు త్వరగా కోలుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది' అని ప్రభాస్ తన వీడియో సందేశంలో పేర్కొన్నారు..

# టాప్ ప్లేస్ కి దగ్గరలో మీనాక్షి

తెలుగు తెరపైకి శ్రీలీల .. కృతి శెట్టి ఇద్దరూ కూడా రాకెట్ స్పీడ్ తో దూసుకుని వచ్చారు. ఆరంభంలో హిట్లు కొట్టిన ఈ భామలు ఇద్దరూ కూడా ఇప్పుడు ఫ్లాపులతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో చాలా చిన్న సినిమాతో తన కెరియర్ ను మొదలుపెట్టిన మీనాక్షి చౌదరి, నిదానంగా కుదురుకుంటూ ఉండటం ఇప్పుడు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పెద్ద హీరోల జోడీగా అవకాశాలు అందుకుంటూ వెళుతుండటం విశేషం. 'గుంటూరు కారం' సినిమాలో మీనాక్షి చౌదరి పాత్ర నామమాత్రంగానే కనిపిస్తుంది. కానీ గ్లామర్ పరంగా ఆమె అందరి దృష్టిని ఆకర్షించింది ఈ సినిమాతోనే. ఇక ఇటీవల వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా హిట్ కావడం కూడా ఆమె కెరియర్ కి హెల్ప్ అయింది. ఈ సినిమాను ఆడియన్స్ ఇంకా మరిచిపోకముందే, వెంకటేశ్ సరసన చేసిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా, ఈ పండుగకి థియేటర్లలో దిగిపోనుంది.'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాటలు ఇప్పటికే జనంలోకి దూసుకుని వెళ్లాయి. అటు మాస్ ను .. ఇటు ఫ్యామిలీ ఆడియన్స్ ను దృష్టిలో పెట్టుకుని రూపొందిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో మీనాక్షిని పాత్రకి ప్రాధాన్యత ఉన్నట్టుగా తెలుస్తోంది. సినిమా హిట్ అయితే ఆమె టాప్ పొజీషన్ కి వెళ్లడం ఖాయమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇక తెలుగులో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న ఐశ్వర్య రాజేశ్ కూడా ఈ సినిమా హిట్ అయితే ఇక్కడ కుదురుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613